క్లుప్తంగా

సోమశిల వాసికి డాక్టరేట్



చిన్నికృష్ణ

కొల్లాపూర్: మండలంలోని సోమశిల గ్రామానికి చెందిన జి.చిన్నకృష్ణ యాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఇంపాక్ట్ ఆఫ్ నాన్ ఫర్మార్మింగ్ అసిస్ట్స్ ఆన్ ఇండియన్ బ్యాంకింగ్ సెక్టార్ – ఎ కంపారిటివ్ అనాలసిస్ ఆఫ్ సెలెక్ట్ పబ్లిక్ ఆండ్ ప్రైవేటు సెక్టార్ బ్యాంక్స్ అనే అంశంపై చిన్ని కృష్ణ చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్‌ను ప్రకటించారు. ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆయన పరిశోధనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నికృష్ణ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకోవడం గర్వంగా ఉందన్నారు. చదువులో తనను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, సోమశిల గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

డిక్షనరీల పంపిణీ



కల్వకుర్తిరూరల్: మండలంలోని లింగసానిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలను పంపిణీ చేశారు. ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయురాలు రాజ్యలత గురువారం విద్యార్థులకు డిక్షనరీలు, ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఉపాధ్యాయుడు వెంకటరమణ, నెహ్రూప్రసాద్, కిరణ్, బాలనాగయ్య, మహేష్, అంజలి, రమాదేవి పాల్గొన్నారు.

స్వేరోస్ మండల అధ్యక్షుడిగా బాబు

బల్మూర్: స్వేరోస్ మండల కమిటీ అధ్యక్షుడిగా వసకుల బాబు, ఉపాధ్యక్షుడిగా ఆకారపు మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా వసకుల పరమేష్, కోశాధికారిగా పానుగంటి పరమేష్, కార్యదర్శిగా సురేష్, లింగయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండలంలోని పోలిశెట్టిపల్లిలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ ఆధ్వర్యంలో వారిని ఎన్నుకున్నారు. ఈ నెల 27న జిల్లా కేంద్రంలో జరిగే ప్రజ్ఞా దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అసెంబ్లీ నియోజకవర్గం కృష్ణయ్య, వెంకటేష్, దేవేందర్, సాయిబాబు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌ముకి సైన్స్ టాలెంట్ టెస్టు



కొల్లాపూర్ రూరల్: మండలంలోని మొలచింతలపల్లిలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చెక్‌ముకి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. సృజనాత్మక పెంపొందేందుకు సైన్స్ టాలెంట్ టెస్టులు ఉపయోగపడుతా యని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపైనే వరి ధాన్యం



కల్వకుర్తిరూరల్: వరిధాన్యం కొనుగోలు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో రైతులు ధాన్యాన్ని పొలాల్లో ఉంచలేక రోడ్డుపై ఆరబోస్తున్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జడ్చర్ల, కోదాడ జాతీయ రహదారిపై ఊరుకొండ సమీపంలో లారీలు ఆపుకునే స్థలాన్ని ఆక్రమించి రైతులు వడ్లు ఆరబోశారు. లారీలు నిలుపుకునేందుకు అవస్థలు పడుతున్నారు. ప్రమాదాలు జరగముందే అధికారులు సమస్య పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

డ్రగ్స్ నిర్మూలనలో యువత పాత్ర కీలకం

బిజినేపల్లి: డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనలో యువత ప్రాత కీలకమని డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. పాలెం ఆర్ఏఆర్ఎస్ ఆడిటోరియంలో గురువారం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పుష్పావతి, స్వామి వివేకానంద సేవాబృందం ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలను యువత తెలుసుకొని దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయిని అక్రమంగా రవాణా చేసినా.. వినియోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ, సీఐ కనకయ్యగౌడ్, ఎస్ఐ శ్రీనివాసులు, ఎక్సైజ్ ఎస్ఐ చిన్నరాములు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఆస్పత్రి భవనం

- రోగులకు తప్పని కష్టాలు
- నిధుల కొరతతో నిలిచిన పనులు



వెల్దండలో అసంపూర్తిగా ఉన్న నూతన ఆస్పత్రి భవన నిర్మాణం

వెల్దండ: గ్రామీణులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనాన్ని మంజూరు చేశారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అసంపూర్తిగా భవన నిర్మాణ చేసి వదిలేశారు. దాదాపుగా మూడేళ్ల గడుస్తున్న భవన నిర్మాణం పూర్తి కాలేదు. గతంలో వెల్దండ ఉన్న భవనం శిలావస్థకు చేరడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 2021వ సంవత్సరం మే నెలలో మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలోకి తాత్కాలికంగా మార్చారు. ఏడాది కాలంలో కొత్త ఆస్పత్రి పూర్తి చేస్తామని పాలకులు చెప్పినా ఆచరణ మాత్రం అమలు కాలేదు. నేటికి భవన నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో తాత్కాలికంగా ఉన్న ఆస్పత్రిలో సిబ్బంది ఇబ్బందులు పడుతు రోగులకు వైద్య సేవలందిస్తున్నారు.

రోగులకు తప్పని ఇబ్బందులు..

మండలంలో గిరిజనతండాలు అధికంగా ఉన్నాయి. ప్రతి రోజు ఆస్పత్రికి తండాల నుంచి అధిక సంఖ్యలో రోగులు వస్తుంటారు. ప్రతి రోజు సాధారణంగా 150నుంచి 200మంది వరకు వైద్యులు ఓపీ చూస్తున్నారు. మహిళ రోగులకు సరైన వసతులు లేకపోవడంతో కల్వకుర్తి, ఆమనగలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తున్నారు. గర్భిణులకు కాన్పులు చేయడానికి తాత్కాలికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి వసతి, కాన్పుల గదులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. తప్పనిసరి స్థితిలో నెలకు ఒకటి లేదా రెండు వరకు కాన్పులు చేస్తున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. ఎక్కువగా ప్రసవాల కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నట్లు పేర్కొంటున్నారు.

మౌలిక వసతులు లేవు



తాత్కాలికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మౌలిక వసతులు లేవు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తున్నాం. వెంటనే ఆస్పత్రికి పక్కా భవనం నిర్మించాలి. ఏళ్లు గడుస్తున్న నూతన భవనాన్ని పూర్తి చేయలేదు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి త్వరగా ఆస్పత్రి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

–జంగయ్య, చొక్కన్నపల్లి

ప్రసవాల సంఖ్య తగ్గుతోంది

గతంలో కంటే పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య తగ్గింది. తాత్కాలిక భవనంలో నీరు సౌకర్యం, పరీక్షలకు, తదితర సమస్య నెలకొంది. ఆస్పత్రికి వచ్చిన మందులను, రోగులకు వైద్యం అందించడానికి ఉన్న గదులు సరిపోవడం లేదు. మహిళలను ప్రసవాల కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి పంపిస్తున్నాం. ఆస్పత్రిలో ఉన్న ఇబ్బందులను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం గత భవనానికి మరమ్మతు చేస్తున్నారు.

– మంజూభార్గవి, ఇన్‌చార్జి డాక్టర్, వెల్దండ

రూ.50 లక్షలతో భవన నిర్మాణం....

నాణ్యమైన వైద్యం అందించడానికి గత ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి రూ.50లక్షల నిధులను మంజూరు చేశారు. దీంతో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు స్లాబ్, గోడల వరకు నిర్మించి నిధుల కొరతతో పనులను నిలిపివేశారు. దీంతో రోగులకు నాణ్యమైన వైద్యం అందడం కష్టంగా మారింది. హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారి కావడంతో ప్రతి నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వెల్దండలో ప్రభుత్వ ఆస్పత్రిలో వసతులు లేకపోవడంతో కల్వకుర్తి, ఆమనగల్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులను తరలిస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అసంపూర్తిగా భవనాన్ని పూర్తి చేసి రోగులకు వినియోగంలో తీసుకురావాలని మండల ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



కోడేరు: మండలంలోని బావాయిపల్లికి చెందిన క్యాతమోని బాలమ్మకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి రూ.50వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం బాధితురాలికి కాంగ్రెస్ నాయకులు చెక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నక్క రాములు, నాగయ్య, కుర్మయ్య, నర్సింహ్మ పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడికి మాతృవియోగం

తెలకపల్లి: మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి తల్లి మాడుగుల కౌసల్యమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని డీఎంకు వినతి

కొల్లాపూర్: పట్టణ సమీపంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం(ఎంసీహెచ్) ఆస్పత్రి ఎదుట బస్టాఫ్ ఏర్పాటు చేయాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు కోరారు. గురువారం కొల్లాపూర్ ఆర్టీసీ డీఎం ఉమాశంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బస్టాఫ్ లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చే గర్భిణులు, వారి కుటుంబసభ్యులు, ఆస్పత్రి సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్, కార్తీక్, సాయి, రైతుసంఘం మండల కార్యదర్శి బాలపీరు ఉన్నారు.



ఘనంగా సీవీ రామన్ జయంతి



రాజాపూర్‌లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్.

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం శాస్త్రవేత్త సీవీ రామన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్‌తో పాటు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ రామన్ ఎఫెక్ట్ గూర్చి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాకులు రమేష్‌కుమార్, కేశవులు, శివుడు, మహదేవుడు, విష్ణు, బాలు, బాలరాజు తదితరులు ఉన్నారు.

కోడేరు: మండలంలోని రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకటరామన్, మెడమ్‌క్యూరిల జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీశైలం మాట్లాడుతూ వారు చేసిన పరిశోధనలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు గట్టయ్య, మల్లికార్జున్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కోడేరులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్



వెల్దండ మండలం కొట్రలో..

కోడేరు: మండల కేంద్రంతో పాటు జనుంపల్లి, బావాయిపల్లి, ఖానాపూర్, సింగాయిపల్లి, మాచుపల్లి, నాగులపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఏ గ్రేడ్‌కు రూ.2320లు, బి గ్రేడ్ '2300లు మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని అన్నారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పార్వతమ్మ, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ ఖరీం, రామకృష్ణ, చామంతి రాజు, శరత్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని కొట్రలో గురువారం వరికొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో డైరెక్టర్ జంగయ్యయాదవ్ ప్రారంభించారు. ప్రభుత్వం సన్న రకానికి అదనంగా రూ.500 బోనస్ అందిస్తుందన్నారు. మాజీ ఎంపీటీసీలు కదారి కృష్ణయ్య, రాములు, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే



లింగాలలో సర్వే పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు



కోడేరు నర్సాయిపల్లిలో ..



పెద్దకొత్తపల్లిలో ..

లింగాల: పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఎంపీడీఓ ఆంజనేయులు కోరారు. గురువారం సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రెండో రోజు గురువారం స్టిక్కర్లను అతికించే పనులను అధికారులు పరిశీలించారు. సర్వే సమయంలో ఏమైన సందేహాలు వస్తే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి వీరస్వామి, ఉపాధ్యాయురాలు భీమమ్మ పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని నర్సాయిపల్లిలో కుటుంబ ఇంటింటి సర్వేను ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్, తహసీల్దార్ విజయ్‌కుమార్‌లు పరిశీలించారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లు వేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో రెండో రోజు సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు ఇంటి యజమానుల ఆధార్‌కార్డులతో పాటు భూమి పాస్‌బుక్కు, కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేందర్, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జేకే మోహన్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామాలయం భూమి సర్వే



రామాలయం భూమిలో హద్దులు ఏర్పాటుచేస్తున్న భక్తులు

అమ్రాబాద్: మండల కేంద్రంలోని కోదండ రామాలయం భూమిని గురువారం డివిజనల్ సర్వేయర్ సుదర్శన్‌బాబు, ఎండోమెంట్ అధికారి నాగరాజుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఆలయానికి సంబంధించిన సర్వేనంబర్ 1330లో మొత్తం 15ఎకరాలు ఉండగా అందులో కొంత భూమి ఇతరులు ఆక్రమించుకున్నారని ఆలయకమిటీ సభ్యులు ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు సర్వే చేపట్టగా పక్కనే ఉన్న వక్ఫ్‌బోర్డు భూమిలోకి వెళ్లడంతో ముస్లిం మతపెద్దలు అడ్డుకున్నారు. కొద్దిసేపు ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో సీఐ శంకర్ నాయక్, ఎస్ఐ రజితలు ఇరువర్గాలతో మాట్లాడి సర్వే ప్రకారం ఆలయం హద్దులు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. వక్ఫ్‌బోర్డు నుంచి సర్వే చేయించుకొని హద్దులు ఏర్పాటు చేసుకోవాలని ముస్లింలకు చెప్పడంతో ఇరువర్గాలు శాంతించాయి.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్రీయ బాల స్వస్థీయ(ఆర్‌బీఎస్‌కే) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహతి 6, 7, 8 తరగతులకు సంబంధించి 150 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పలువురికి రక్త నమూనాలను సేకరించారు. సీజనల్, ఇతర వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని వైద్యురాలు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆప్తాలిక్ గణేష్, ఫార్మసిస్టు వినోద్ పాల్గొన్నారు.

ఖాతా నుంచి రూ.71వేలు మాయం

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రానికి చెందిన సురేందర్‌రావు ఫోన్‌కు సైబర్ నేరగాళ్లు పంపిన మెస్సెజ్ ఓపన్ చేయడంతో ఆయన ఖాతా నుంచి రూ.71వేలు మాయమయ్యాయి. ఎస్ఐ గోవర్ధన్ వివరాల ప్రకారం జీతం డబ్బులు వచ్చినట్లు గత నెల 2న సురేందర్‌రావు ఫోన్‌కు మెస్సెజ్ వచ్చింది. ఓపెన్ చేయగా ఖాతా నుంచి రూ. 71వేలు మాయమయ్యాయి. దీంతో సైబర్‌నేరానికి మోసపోయినట్లు గుర్తించాడు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో 20 మేకపిల్లల మృత్యువాత



నాగర్‌కర్నూల్ క్రైం: కుక్కల దాడిలో 20 మేకపిల్లలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని తూడుకుర్తిలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లక్ష్మయ్య తన మేకపిల్లలను ఇంటి వద్ద ఉంచి బయటకు వెళ్లాడు. ఇదే సమయంలో కుక్కలు మేకలపై దాడి చేసి చంపివేశాయి. బాధితుడు ఇంటికి వచ్చే సరికి అప్పటికే 20 మేకపిల్లలు మృత్యువాత పడటంతో కన్నీటిపర్యంతం అయ్యారు. మృతిచెందిన మేకపిల్లల విలువ రూ. 60వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు.

కేవీపీఎస్ నాయకుల పరామర్శ

నాగర్‌కర్నూల్‌రూరల్: తాడూరు మండలం యాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వాటర్‌మెన్ సుబ్బయ్య ఇటీవల విద్యుదాఘాతానికి గురై పట్టణంలోని గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న గురువారం సుబ్బయ్యను పరామర్శించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

మైనర్లను పనిలో పెట్టుకుంటే చర్యలు



లింగాల: మైనర్లను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. మండలంలోని రాంపూర్ చౌరస్తాలో గురువారం ఆటోలలో 18 సంవత్సరాల వయస్సు లోపు బాలికలను పత్తి పనులకు తరలిస్తుండగా పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పట్టుకున్నారు. 6 మంది పిల్లలు పనులకు వెళ్లకుండా అడ్డుకున్నారు. మైనర్లను పని కోసం ఆటోలో తరలిస్తే వాహన డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ఊషన్న, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక సేవలతోనే గుర్తింపు



కల్వకుర్తిరూరల్: సామాజిక సేవలతోనే గుర్తింపు సాధ్యమని వాసవీ క్లబ్ గవర్నర్ జగదీశ్‌గుప్తా అన్నారు. గురువారం ఆయన పట్టణంలో 20 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని తురుకలపల్లి ప్రాథమిక పాఠశాలలో వాటర్‌ట్యాంక్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జూలూరి రమేష్‌బాబు, కల్వ హరికృష్ణ, కల్మిచర్ల రమేష్, శ్రీధర్, సత్యనారాయణ, శ్రీనివాస్, అశోక్, రమేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్తీక పూజలు



మన్ననూర్: స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో కార్తీక పూజలు(ఆకుపూజలు) గురువారం కొనసాగాయి. రుక్మిణి మహిళా సంఘం ఆధ్వర్యంలో రోజుకు ఒక కుటుంబం చొప్పున వంతుల వారిగా ప్రతి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలయం ప్రాంగణంలో భక్తిగీతాలను ఆలపించారు. సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో రుక్మిణి మహిళలు సంఘం సభ్యులు దీపిక, సంబు శోభ, జయమ్మ, మంజుల, ప్రభావతమ్మ, సరస్వతి, పద్మజా, లక్ష్మమ్మ, భక్తులు పులిజాల శేఖర్, సురేష్, నర్సింహ, శ్రీనివాసులు, చంద్రమౌళి, జగతయ్య, బాలయ్య, శ్రీను, బాల్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు సమయపాలన పాటించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కోడేరు: సమయ పాలన ప్రకారం రేషన్ దుకాణాలు తెరచి ఉంచాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ డీలర్లకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు లబ్ధిదారుల నుంచి ఈకేవైసీ తప్పని సరిగా చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా స్టాక్ బోర్డుపై వివరాలను నమోదు చేసి ఉంచాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి, ఆర్ఐ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ వజ్రోత్సవాలు

తాడూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బేడెన్ పావెల్ చిత్రపటానికి పాఠశాల హెచ్‌ఎం అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి స్కౌట్ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన కవాతు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో పద్మాలయ, రజిత, సుధీర్, రమేష్‌బాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న పాఠశాల హెచ్‌ఎం